# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

తిరుపతి నెల్లూరు

బుధవారం 11 అక్టోబర్ 2023 పేజీలు : 4






## సీఎం జగన్ మోహన్ రెడ్డి తోనే సుపరిపాలన సాధ్యం



- స్వచ్ఛంద కార్పొరేషన్ చైర్పర్సన్ పొనకా దేవసేనమ్మ మండల కేంద్రాల్లో
- జగనన్నకు చెబుదాం' సత్ఫలితాలిస్తున్నప్రతిష్టాత్మక కార్యక్రమం
- ఎక్కడి సమస్యలకు అక్కడే పరిష్కారం

6

సంక్షేమ పథకాల విప్లవం సీఎం జగన్ మోహన్ రెడ్డి అంటేనే ఒక సంకల్పం అని పేదరికాన్ని రూపుమాపడమే ఆయన లక్ష్యం అని అందుకే సంక్షేమ పథకాల విప్లవాన్ని జగనన్న సృష్టించారు అని స్వచ్ఛంద కార్పొరేషన్ చైర్పర్సన్ పొనకా దేవసేనమ్మన్నారు. బీసీలు, మైనార్టీలు, ఎస్సీ, ఎస్టీ, అగ్రవర్ణాల్లోని పేదల జీవితాల్లో వెలుగులు నింపారు. అవినీతి, వివక్షకు తావు లేకుండా పౌర సేవలను డోర్ డెలివరీ చేయడంతో పాటు మూడు ప్రాంతాల ఆత్మగౌరవాన్ని కాపాడేలా మూడు రాజధానులను ప్రకటించారు. ఇది గతంలో ఏ పాలకుడికీ సాధ్యం కాలేదు. గత పాలకులకు భిన్నంగా చెప్పిన వాగ్దానాల్లో 99 శాతం అమలు చేశారు.



# చిన్నారులను వెంటాడుతున్న... మొబైల్ భూతం!

### మారుతున్న వాడకం

- గంటల తరబడి స్క్రీన్ ఎఫెక్ట్ కంటికి ఇబ్బందులు
- పిల్లల్లో తలెత్తుతున్న మానసిక సమస్యలు
- వారిని వశపరుచుకుంటున్న స్మార్ట్‌ఫోన్లు
- బయటపడలేక మానసిక, శారీరక సమస్యలు
- తల్లిదండ్రులదే ఆ పాపం అంటున్న సైకాలజిస్టులు

ఎదగాల్సిన బాల్యం ఆగిపోతోంది. నడక చేర్చుకుని నాలుగడుగులు కూడా వేయక ముందే సవాళ్లు ఎదుర్కొంటోంది. ఐదేళ్ల లోపు చిన్నారులు అరచేతిలో పట్టే పరికరంలోనే బంధీగా మారిపోతున్నారు. ఇప్పుడు లక్షలాది మంది చిన్నారులు మొబైల్‌కు బానిసలై సవాలక్ష సవాళ్లు ఎదుర్కొంటున్నారు. నేటి సాంకేతిక యుగంలో చిన్న పిల్లల నుంచి ముదుసలి వరకూ సెల్ వలయంలో చిక్కుకుపోయారు. ఫోన్ అందరినీ కట్టుబానిసలుగా మార్చుకుంది. ఉదయం నుంచి రాత్రి నిద్రపోయే వరకూ తనపై ఆధారపడేలా మలుచుకుంది. యువతీయువకులు, విద్యార్థులైతే అరచేతిలో స్మార్ట్‌ఫోన్లను పెట్టుకొని పొద్దస్తమానం వాటితోనే కాలక్షేపం చేస్తున్నారు. గంటల కొద్దీ చాటింగ్ చేస్తూ సమయాన్ని వృథా చేస్తున్నారు. సోషల్ మీడియాకు బానిసలైపోతున్నారు. ప్రత్యక్ష ఫ్రెండ్స్ కంటే ఆన్ లైన్ మిత్రులే ఎక్కువగా ఉంటున్నారు.

### సోషల్ మీడియాకు బానిసలుగా..

ఇటీవలి కాలంలో పిల్లలు ముఖ్యంగా యువత ఇంటర్నెట్, సోషల్ మీడియాకు బానిసలయ్యారు. అధిక సమయం ప్రధానంగా అర్ధరాత్రి వరకూ మొబైల్ ఫోన్ లను ఉపయోగిస్తున్నారని నిపుణులు ఆందోళన వ్యక్తం చేశారు. దీనివల్ల జ్ఞాపక శక్తి తగ్గడం, చిరాకు, అసహనం అధికం కావడం, శారీరక శ్రమకు దూరం కావడంతో పలు రకాల సమస్యలను ఎదుర్కుంటున్నారని వివరించారు. పిల్లలు, యువకులు రోజుకు కనీసం ఎనిమిది గంటలపాటు నిద్రపోయేలా పేరెంట్స్ తగు చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. ఎవరైనా రోజుకు నాలుగు గంటలకన్నా అధికంగా ఇంటర్నెట్ ఉపయోగిస్తే అది వ్యసనం కిందకి వస్తుందని తెలిపారు. అనవసర యాప్ లను తొలగించడంతో పాటు కేవలం విద్యా పరమైన అవసరాలకే ఇంటర్నెట్ ఉపయోగించడం, అధికంగా ఉపయోగిస్తే కలిగే అనర్థాలను పిల్లలకు అర్థమయ్యేలా చెప్పాలని సూచించారు. ప్రతి రోజూ ఇంట్లోనే యోగా, సంగీత సాధన, వ్యాయామం చేయడం లాంటివి చేయించాలన్నారు.

### క్లాసులు పోయి.. గేములొచ్చే..

ఆన్ లైన్ క్లాసులతో పిల్లలు స్మార్ట్ ఫోన్లకు మరింత చేరువయ్యాయి. టెక్నాలజీతో ఎంత మంచి జరుగుతుందో అంతే చెడు జరిగేందుకు అవకాశాలు ఉన్నాయి. మొదటి వారం రోజులు అటు ఉపాధ్యాయులు పాఠాలు చెప్పగా పిల్లలు క్లాసులు విన్నారు. 1వ తరగతి నుంచి 5వ తరగతి విద్యార్థులకు రానురాను సెల్ఫోన్ కాస్త వీడియో గేమ్ సెంటర్ గా మారిపోయింది. ఆన్ లైన్ క్లాసుల కోసం తల్లిదండ్రులు వీడియో కాల్ చేయడం దగ్గరిండి మరీ నేర్పించారు. ఇక పిల్లల చేతుల్లోనే ఫోన్లు ఉంటుండడంతో ఎంచక్క దోస్తులకు ఫోన్లు చేయడం ఆన్లైన్ ఫ్రీ ఫైర్ గేములు మొదలు పెట్టారు. దీనికి తోడు టిక్ టాక్ మహమ్మారీ ఇంకా వదలండం లేదు. వీడియోలు చేయడం రోపాసో, ఇతర యాప్లలో అప్లోడ్ చేయడం లైక్లు, షేర్ చెక్ చేసుకోవడం మొదలు పెట్టారు. ఇవీ చాలవన్నట్లు స్టేటస్ లు పెట్టుకుంటున్నారు.



గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్)

2

# సర్వేపల్లి అభివృద్ధే ధ్యేయం



అభివృద్ధి కార్యక్రమాలను శంకుస్థాపన చేస్తున్న మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి

- వ్యవసాయ శాఖమంత్రి కాకాణి
- సర్వేపల్లి లో పలు అభివృద్ధి పనులు ప్రారంభించిన మంత్రి కాకాణి .
- 17 ఎకరాలలో ఏడు కోట్ల రూపాయల విలువైన భూములలో ఏర్పాటు
- లేఅవుట్ లో 603 మంది లబ్ధిదారులకు జగనన్న కాలనీలో ఇళ్ల పట్టాలు పంపిణీ

నెల్లూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) : జగనన్న కాలనీలో లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ ,ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిఏ ఒక్క కుటుంబం కూడా ఇంటి స్థలం లేకుండా ఉండకూడదని, అరవ్హత కలిగిన ప్రతి కుటుంబానికి ఇంటి స్థలం మంజూరు చేసిన ఘనత ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి కే దక్కిందని మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి తెలిపారు.సర్వేపల్లి సమీపంలో నవరత్నాలు పేదలందరికీ ఇల్లు పథకంలో భాగంగా ఏర్పాటుచేసిన లేఅవుట్ కు సంబంధించి 603 మంది లబ్ధిదారులకు ఇంటి పట్టాలను మంత్రి చేతులమీదుగా అందజేశారు.ఆనంతరం

..మిగతా 4 లో



## లేళ్ళ అప్పిరెడ్డి ని కలిసిన ఎమ్ఆర్పీఎస్ నాయకులు

**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** మంగళవారం గుంటూరు జిల్లా , తాడేపల్లి లోని వైఎస్సార్ సిపి కేంద్ర కార్యాలయంలో , వైసీపీ కేంద్ర కార్యాలయంఇంచార్జి,శాసనమండలి సభ్యులు లేళ్ల అప్పిరెడ్డి కి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి విప్ పదవి వచ్చిన సందర్భంగా, నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు పరిశపోగు శ్రీనివాసురావు మాదిగ ఆధ్వర్యంలో నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదూరు రత్నం మాదిగ నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ నాయకులు పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలుతెలియజేశారు.ఈ సందర్బంగా ఆదూరు రత్నం మాదిగ మాట్లాడుతూ, అప్పిరెడ్డి కి శాసన మండలి విప్ పదవి ఇచ్చినందుకు మాత్రమే ఆయన ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది అన్నారు.అదే విధంగా మన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పల్లాల శ్రీనివాసులు వారి కార్యకర్తలు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమము లో నవ్యాంధ్ర ఎమ్ఆర్పీ ఎస్ తిరుపతి జిల్లా అధ్యక్షులు గోవిందు శంకరయ్య , జిల్లా ఉపాదక్షులు పోలేపల్లి రమణారావు , జిల్లా అధికార ప్రతినిధి మల్లవరపు కోటి , జిల్లా విద్యార్థి సంఘం నాయకులు గోవిందు మల్లి మరియు గోవిందు అశోక్ పాల్గొనడం జరిగింది.

## నారా పుష్ప కు నివాళులు అర్పించిన చంద్రగిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని



**చంద్రగిరి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** చంద్రగిరి మండలం నారావారిపల్లి గ్రామానికి చెందిన నారా నాగరాజు నాయుడు సతీమణి నారా పుష్ప మృతి చెందిన విషయం తెలుసుకున్న చిత్తూరు జిల్లా పార్లమెంట్ అధ్యక్షు లు చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని నాయకులు, కార్యకర్తల తో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై గా బాధ్యతలు చేపట్టిన బ్రహ్మ నాయుడు



**సూళ్లూరుపేట ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** సూళ్లూరుపేట ఎస్ఐ గా పనిచేసి న రవిబాబు బదిలీ పై వెళ్లడం తో ఆయన స్తానం లో కొత్త ఎస్ఐ గా బ్రహ్మ నాయుడు బాధ్యతలు తీసుకోవడం జరిగింది,ఈ సందర్భముగా బ్రహ్మనాయుడు మాట్లాడుతూ సూళ్లూరుపేట మండలం లో ,పట్టణం లో శాంతి భద్రతల పరిరక్షణ కోసం తనవంతు కృషి చేస్తానని,ఈవ్ టీజింగ్ ,ర్యాగింగ్ లేకుండా చూస్తానని ,పట్టణం లో ట్రాఫిక్ సమస్యను పరిష్క రిస్తామని తెలియజేసారు,ఎక్కడైనా ప్రజలకు ,యువతులకు,మహిళలకు సమస్యలు వచ్చినట్లైతే పోలీస్ నంబర్లకు డైల్ చేస్తే వెంటనే చర్యలు తీసు కుంటామని ప్రజలు సహకరించాలని బ్రహ్మనాయుడు విజ్ఞప్తి చేశారు.

# చిన్నారులను వెంటాడుతున్న మొబైల్ భూతం



**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** ఎదగాల్సిన బాల్యం ఆగిపోతోంది. నడక చేర్చుకుని నాలుగడుగులు కూడా వేయక ముందే సవాళ్లు ఎదుర్కొంటోంది. ఐదేళ్ల లోపు చిన్నారులు అరచేతిలో పట్టే పరికరంలోనే బంధీగా మారిపోతున్నారు. ఇప్పుడు లక్షలాది మంది చిన్నారులు మొబైల్‌కు బానిసలై సవాలక్ష సవాళ్లు ఎదుర్కొంటున్నారు.

### -తల్లిదండ్రుల గారాబమే శాపం!

కమ్యూనికేషన్ వ్యవస్థలో మొబైల్ ఫోన్ అవసరం ఏమిటో తెలిసిందే. కానీ వీటి అవసరమే లేని చిన్నారులకు అలవాటు చేసి లేనిపోని సమస్యలు సృష్టిస్తున్నారు. ఐదేళ్లలోపు చిన్నారుల్లో 70 శాతం మందికి ఆండ్రాయిడ్ ఫోన్‌తో పరిచయం ఏర్పడింది. మారాం చేస్తున్నాడు కదా అని తల్లిదండ్రులు అలవాటు చేస్తున్నారు. కొన్ని రోజులకు అది లేకపోతే అన్నం తినే పరిస్థితి లేదు. కొన్నిరోజుల్లోనే ఈ వ్యసనం రకరకాల అనర్థాలకు దారి తీస్తున్నట్లు ఢిల్లీ ఎయిమ్స్‌కు చెందిన న్యూరో వైద్యుల బృందం ఇటీవల వెల్లడించింది. చిన్నారుల ఎదుగుదలలో మొబైల్ అలవాటు తీవ్ర ప్రతికూలతలు చూపిస్తున్నట్టు తేలింది. ముఖ్యంగా కరోనా అనంతరం చిన్నారుల్లో ప్రతికూల ప్రభావం ఎక్కువైనట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ చెబుతోంది.

### -చిన్న వయసులోనే అనేక సమస్యలు..

మొబైల్ వ్యసనంతో పిల్లలు వివిధ రకాల జబ్బుల బారిన పడుతున్నారు. కంటికి సంబంధించిన సమస్యలు తలెత్తుతున్నాయి. చిన్న వయసులోనే అటెన్షన్ డెఫిషిట్ హైపర్‌యాక్టివిటీ డిజార్డర్ (ఏడీహెచ్‌డీ) బారిన పడుతున్నారు. ఇది నరాల అభివృద్ధి ప్రతిబంధకాల్లో ఒకటి. దీని వల్ల అనేక నష్టాలు సంభవిస్తాయి.దేశంలో కరోనా సమయంలో పాఠశాలలు మూతపడ్డ నేపథ్యంలోవిద్యార్థులకు ఆన్లైన్ తరగతులు పుణ్యమా అంటూ మొబైల్ సావాసం పెరిగింది సాంకేతిక విప్లవం మాటున పుట్టుకొస్తున్న కొత్త కొత్త యాప్స్ యువతను నిర్వీర్యం చేస్తున్నాయి. గంజాయి డ్రగ్స్ కు బానిసలైన యువత ఏ విధంగా ఉన్మాదులుగా మారుతున్నా రు. మొబైల్ ఫోన్స్లో ఉండే యాప్ ఆటలకు చిన్నారులు యువత బానిసలు అవుతున్నారు. అదే లోకంగా గడుపుతున్నారు. ఫలితం గా మానసిక రుగ్మతలకు లోనవుతున్నారు ఉన్మాదులుగా తయా రవుతున్నారు. ఆన్లైన్ తరగతుల పేరుతో విద్యార్థులు షెల్ ఫోన్ల వాడకం పెరిగింది.తరగతులు అయిపోగానే గేమ్స్ ఆడడం టింగ్ చేయడం అనవసరమైన వీడియోలు చూడడమే చేస్తున్నారు. చదువు పై ఏకాగ్రత ఉండడం లేదు ప్రస్తుతం పాఠశాలల యధా విధిగా జరుగుతున్న చదువుపై దృష్టి పెట్టడం లేదు ఎప్పుడు ఏదో ఒక యాప్ తో కాలక్షేపం చేస్తున్నారు ముఖ్యంగా యాప్ గేమ్స్ పతులు అవుతున్నారు. వీటిల్లో రకరకాల ఆటలు ఉంటున్నాయి ఆ పిల్లలు కాలక్షేపం కోసం సరదాగా ఆట లు మొదలెడుతున్నారు క్రమంగా దీనికి బానిసలు అవుతున్నారు. పిల్లల ఉత్సాహముతో ఒక్కో లెవెల్ పెంచుతూ రోజుకు 8 గంటలు నుంచి పది గంటల వరకు ఆడుతున్నారు మిగిలిన సమయంలో మా ఆటపైన ఏకాగ్రత పెడుతున్నారు తల్లిదండ్రులు వద్దవి చెబుతున్న వినడం లేదు కొంతమంది అయితే ఆటలో పడి భోజ నం పట్ల కూడా నిర్లక్ష్యం వహిస్తున్నారు కొన్ని యాప్ గేమ్స్ పామూ హికంగా ఆడుకుని ఎలుచుబాటు ఉంది ఎవరి ఇంటి వద్ద ఉండి నలుగురైదుగురు కలిసి గేమ్స్ ఆడుకోవచ్చు అందరూ లైవ్లో ఉంటూ ఒకరితో ఒకరికి మాట్లాడుకుంటూ పోటాపోటీగా మ్స ఆడుతున్నారు ఆ గేమ్స్ క బానిసలుగా మారి మానసిక స్థితి ని కోల్పోతున్నారు తల్లిదండ్రులు గట్టిగా మందలిస్తే ఇంట్లో వస్తు వులను పగలగొట్టడం తల్లిదండ్రులపై తిరగబడడం మారి కొంత ఆత్మహత్యలకు పాల్పడుతున్న సంఘటన చోటు చేసు కుంటున్నాయి ఇటీవల కాలంలో సైకియాట్రైన్ లు సైకాలజిస్ట్ వద్దకు వచ్చే ప్రతి 10 మందిలో ఎనిమిది కేసులు ఇలాంటివి ఉం టున్నాయి. కొంతమంది పిల్లలు తల్లిదండ్రులు ఫోను చూడొద్దని మందలించిన ఫోన్ అందుబాటులో లేకపోయినా ఇంట్లో వస్తువులు పై ప్రతాపం చూపిస్తున్నారు మొబైల్ ఆటలతో పిల్లలు మానసికం గా అనేక సమస్యలను కొని తెచ్చుకుంటున్నారు. విచ్చలవిడి వాడ కం కారణంగా మానసిక సమస్యలు తలెత్తుతున్నాయి పిల్లలపై ను ప్రభావాన్ని చూపిస్తుంది పిల్లల్లో జ్ఞాపక శక్తి తగ్గిపోతుంది నిద్ర "కు దూరం అవడం వంటివి ప్రధానంగా కనిపిస్తున్నాయని మానసిక వైద్యులు చెబుతున్నారు. సరైన నిద్ర లేకపోవడంతోమొండితనం చిరాకు అసహనం కోపాన్ని ప్రదర్శిస్తున్నారు. తగి నంత విశ్రాంతి లేకపోవడం వల్ల నాడీ వ్యవస్థ పై ప్రభావం పడు తుంది ఏకాగ్రత కొరవడి చదువు దెబ్బతింటుందని తల్లిదండ్రు లు ఆందోళన చెందుతున్నారు పిల్లలను నిర్వీర్యం చేసే ఇటు వంటి ఆటలపై ప్రభుత్వం నిషేధం విధించాల్సిన అవసరం ఎంతై నా ఉంది.

-తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి డాక్టర్ల సూచనలు పిల్లల ఫోన్లు వాడకంపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపా ల్సిన అవసరం ఉందని డాక్టర్లు సూచిస్తున్నారు ఆన్లైన్ క్లాసులో పేరుతో పిల్లలు ఫోన్లు వాడకం పెరిగింది. క్లాస్ అయిపోగానే గేమ్స్ గే ఆడము చాటింగ్ చేయడమో అనవసరమైన వీడియోలు చూడ డమే చేయడమే జరిగి వాటికి బానిసలుగా మారి మానసిక స్థితిని కోల్పోతున్నారు. భౌతికంగా వ్యాయామ లేకపోవడంతో డిబకా యం. మధుమేహం కళ్ల జబ్బులు గ్యాస్టిక్ సమస్యలు తలెత్తడం జరుగుతుంది. అదేవిధంగా కోపం పెరగడం విసుకు చెందడం ల చేరాక పడడం శ్రద్ధ ఉంచకపోవడం చేతిలో ఉన్న వస్తువులు విసిరి వేయడం మానసిక శరత్వాన్ని కోల్పోవడం అంటివి సంభవిస్తు న్నాయి. వీటిని నియంత్రించడానికి తల్లిదండ్రులు పిల్లలకు భౌతి కావ్యాయామం ఉండేలా చూడడం మెడిటేషన్ స్నేహపూర్వక వా తావరణం కల్పించి ఫోన్ అతివాడకు మల్ల కలిగే దుష్పరిచూణాలు వివరించడం చేయాలి. అదేవిధంగా యాప్ కంట్రోల్ ను వాడడం పే పరిమిత సమయం మాత్రమే ఉపయోగించేలా చూడవ ద్వారా చ్చు. సమస్య తీవ్రతను బట్టి అందుబాటులో ఉన్న మానసిక వైద్య నిపుణులను సంప్రదించి పరిష్కారం అవసరం ఎంతైనా ఉంది.



## నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవ వేడుకలు



**నాయుడుపేట ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రిలో మొట్టమొదటి సారిగా సిజేరియన్ డెలివరీ చేసిన డాక్టర్.చంద్రకళ, చిన్న పిల్లల డాక్టర్ పి ఎన్ అమర్నాథ్,సిబ్బందిని నాయుడుపేట జూనియర్ సివిల్ జడ్జి సంయుక్త, పబ్లిక్ ప్రాసిక్యూటర్ స్వాతి రెడ్డి లు శాలువాలు కప్పి, పూలమాలవేసి ఘనంగా సన్మానించారు. అనంతరం సిజేరియన్ డెలివరీ చేయించుకున్న మహిళలకు బేబీ కిట్లు అందజేశారు. అలాగే పండ్లు,బ్రెడ్డు,జ్యూస్ అందజేశారు.ఈ కార్యక్రమంలో నాయుడుపేట బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జి.వి.ఎస్.కె.కిషోర్, సీనియర్ న్యాయవాది వెందోటి పార్థసారథి రెడ్డి, న్యాయవాది చదలవాడకుమార్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డిఎస్పి సూర్యనారాయణ రెడ్డి

# తగ్గేదేలే అంటే తాట తీస్తా

- గూడూరు డీఎస్పీ సూర్యనారాయణ రెడ్డి
- రౌడీషీటర్లకు డీఎస్పీ సూర్యనారాయణ రెడ్డి హెచ్చరిక..
- గూడూరు జెండా పండుగకు పకడ్బందీగా ఏర్పాట్లు
- జెండా పండుగ శాంతియుతంగా జరిగేందుకు ఉత్సవ కమిటీ
- రౌడీ షీటర్లు జెండా ఉత్సవంలో పాల్గొనరాదు
- అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే జీవితాంతం జైలుకి
- జండా పండుగని శాంతియుతంగా జరిగేందుకు జండా ఉత్సవం కమిటీ బాధ్యత తీసుకోవాలి

**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** రౌడీ షీటర్లుతగ్గేదేలే అంటే తాట తీస్తామంటూ. పెచ్చుమీరితే తాటతీస్తామని గూడూరు డీఎస్పీ సూర్యనారాయణరెడ్డి.రౌడీషీటర్లునుహెచ్చరించారు. ఎక్కడినుంచైనా రౌడీషీటర్లపై ఫిర్యాదులు అందితే కఠిన చర్యలు తప్పవంటూ పేర్కొన్నారు. రౌడీషీటర్లందరూ సత్ప్రవర్తనతో మెలగాలని. లేకపోతే చర్యలు తప్పవని గూడూరు డిఎస్పి సూర్యనారాయణ రెడ్డి హెచ్చరించారు.తిరుపతి జిల్లా గూడూరు స్థానిక ఆర్ మాట నందు గూడూరు జండా ఉత్సవ కమిటీతో డి.ఎస్.పిఎస్పి సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ముందస్తు సమీక్ష సమావేశం నిర్వహించారు .డిఎస్పి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ రౌడీషీటర్లు రాబోయే జెండా పండుగల సందర్భంగా ఇబ్బందులకు గురి చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. రౌడీషీటర్గా కేసు నమోదై ఉన్నవారు ఎక్కడికి వెళ్లినా, ఇళ్లు మారినా పోలీస్ స్టేషన్లలో సమాచారం ఇవ్వాలని సూచించారు. ఎక్కడైనా ఏ గొడవలో కూడా తలదూర్చకూడదంటూ పేర్కొన్నారు. రౌడీషీటర్లగా ఉంటే సమాజంలో చిన్నచూపు చూస్తారని.. గొడవలకు దూరంగా ఉంటూ సమాజంలో మంచిగా మెలగాలని సూచించారు. గొడవలు, రౌడీయిజం వల్ల కుటుంబానికి నష్టం జరుగుతుందని పేర్కొన్నారు. పిల్లలు, కుటుంబసభ్యులు ఇబ్బందులు పడకుండా సమాజంలో గౌరవంగా జీవించాలని డి.ఎస్.పి సూచించారు. ఎవరైనా హద్దు మీరితే కఠిన చర్యలు తప్పవంటూ హెచ్చరిస్తున్నారు. గూడూరులో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఉండేందుకు ప్రతి ఉత్సవ కమిటీ ముందస్తు జాగ్రత్త తీసుకోవాలి అలాగా తీసుకోకపోతే వాళ్ళ మీద కఠినంగా చర్యలు తీసుకోబడుతుందని అంతేకాకుండా ఎవరైనా రౌడీషీటర్ డీజే ల దగ్గర ఎగరడం గానీ తిరగడం కనిపిస్తే ఎవరితో గొడవ పెట్టుకోవడం కానీ కనిపిస్తే వాళ్ళని అతి తొందరగా వాళ్ళని జైలుకు పంపించి జీవితాంతం జైల్లోనే ఉండేటట్టు చేస్తా ప్రతి ఉత్సవ కమిటీకి పది మంది సభ్యులు ఉండాలి వాళ్లు పదిమంది ఆధార్ కార్డులు డీటెయిల్స్ మొత్తం పోలీస్ స్టేషన్ ఇవ్వాలి వాళ్ల దగ్గర వాళ్ల దగ్గర ఎలాంటి అవాంఛనీయ జరిగిన వాళ్ల మీద కూడా రౌడీషీట్లు ఓపెన్ చేసి వాళ్లందరినీ కూడా లోపల వేయడం జరుగుతుంది ప్రతి ఉత్సవ కమిటీ ఇది దృష్టిలో పెట్టుకొని ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని డి.ఎస్.పి సూర్యనారాయణ రెడ్డి వెల్లడించారు వన్ టౌన్ పట్టణ సీఐ 2 టౌన్ పట్టణ సిఐ వన్ టౌన్ పట్టణం ఎస్సైలు పాల్గొన్నారు

## వాయులింగేశ్వరుని సేవలో సీఎం కేసీఆర్ సతీమణి.



**శ్రీకాళహస్తి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** శ్రీకాళహస్తీశ్వర స్వామి వారిని తెలంగాణ ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర రావు సతీమణి కే.శోభా రావు దర్శించుకున్నారు. ముందుగా వారికి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి సతీమణి బియ్యపు శ్రీవాణి రెడ్డి, కుమార్తె బియ్యపు శ్రీపవిత్ర రెడ్డి, కుమారుడు బియ్యపు ఆకర్ష్ రెడ్డి దక్షిణ గోపురం వద్ద స్వాగతం పలికి ప్రత్యేక దర్శనం అనంతరం వేద పండితులచే ఆశీర్వాదం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం శ్రీకాళహస్తికే ప్రఖ్యాతిగాంచిన కలంకారి కండువాను కప్పి స్వామి వారి ప్రతిమను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ దేవస్థానం బోర్డు మెంబర్ మున్నా రాయల్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు అక్రమ అరెస్టుపై ప్రజాక్షేత్రంలో పోరాడుతాం



- మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం

**నాయుడుపేట ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** రాష్ట్రంలో అరాచక ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్టు చేసిన వైనాన్ని ప్రజాక్షేత్రంలోకి తీసుకెళ్లి ప్రజల మద్దతు కూడగడుతున్నట్లు మాజీ ఎంపీ,సూళ్లూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం అన్నారు. మంగళవారం ఆయన నాయుడుపేట పట్టణంలోని శ్రీ హజరత్ అమీర్ షావలి దర్గాలో చంద్రబాబు నాయుడు విడుదల కావాలని కోరుతూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు.సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ కారణాలతో ఆగిపోయిన శ్రీ హజరత్ అమీర్ షావలి దర్గా ఉరుసును తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే నిర్వహించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. హిందూ ముస్లిం ఐక్యతకు చిహ్నమైన దర్గా ఉరుసు విషయమై ఎన్నికల అనంతరం హిందూ, ముస్లిం పెద్దలతో చర్చించి ఉరుసు నిర్వహిస్తామని అన్నారు. అనంతరం పట్టణంలోని లోతువాని గుంట,టీచర్స్ కాలనీ ప్రాంతాల్లో చంద్రబాబు అక్రమ అరెస్టును తెలియజేస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ చేపడుతున్న బాబుతో నేను, ఇతర నిరసన కార్యక్రమాల్లో మహిళలు, ప్రజలు చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తున్నారని, ప్రజాక్షేత్రంలో జరగనున్న ఎన్నికల్లో ప్రజలు అధికార పార్టీకి గుణపాఠం చెప్తారని హెచ్చరించారు.వైసీపీ ప్రభుత్వానికి, వైసిపి పెద్దలకి ఓటమి భయం పట్టుకోవడంతోనే చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు పాల్పడిందని అన్నారు. లక్ష కోట్ల అవినీతికి పాల్పడి, అవినీతి బురదలో కూరుకుపోయిన జగన్ ఆ బురదను అందరికీ అంటించేందుకు పన్నిన కుట్రలో భాగమే స్కిల్ డెవలప్మెంట్ కేసు అని తెలియజేశారు. చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యం లా బయటకు వస్తారని అన్నారు. వైసిపి అవినీతి పాలనను అంతమొందించేందుకు ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీని ఆశీర్వదించాలని కోరారు. ఆయన వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు బిరద వాడ నారాయణ, నానబాల సుబ్బారావు,మల్లం రవికుమార్, మొండెం బాబు తదితరులు ఉన్నారు.

# తిరుపతి నగరాభివృద్ధి బాధ్యత ప్రభుత్వానిదే

- శ్రీవారి నిధుల ఖర్చు సరికాదు
- రాష్ట్ర బిజెపి అధికార ప్రతినిధి భానుప్రకాశ్





**తిరుపతి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** టీటీడీ నిధులను తిరుపతి కార్పోరేషన్కు మళ్లించాలనే ప్రభుత్వ ప్రయత్నంపై.. బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి భానుప్రకాశ్ స్పందించారు. తిరుపతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. టీటీడీ నిధులను తిరుపతి కార్పొరేషన్కు మళ్లించే ప్రయత్నాన్ని ఆయన తప్పు పట్టారు. వక్ఫ్ బోర్డు, క్రిస్టియన్ మిషనరీల నుంచి నిధులను తీసుకువచ్చి నగరాభివృద్ధికి ఖర్చు చేసే ధైర్యం ప్రభుత్వానికి ఉందా అని ప్రశ్నించారు. ధార్మిక చట్టానికి విరుద్ధంగా ధర్మకర్తల మండలి నిర్ణయం తీసుకోవడం సరైంది కాదన్నారు. ఎమ్మెల్యే, టీటీడీ ఛైర్మన్ రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులను తీసుకువచ్చి తిరుపతి అభివృద్ధికి ఖర్చు చేయాలని సవాల్ విసిరారు. అభివృద్ధికి బీజేపీ వ్యతిరేకం కాదని.. తిరుపతి నగరాభివృద్ధి బాధ్యత ప్రభుత్వానిదని గుర్తు చేశారు. వైసీపీ నాయకుల లబ్ది కోసం శ్రీవారి నిధులను ఖర్చు చేయటం సబబు కాదని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి.. బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరిపై చేసిన వ్యాఖ్యలపై భానుప్రకాశ్ స్పందించారు. జగన్ చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. జగన్ చేసిన వ్యాఖ్యలు సరికావని.. ఆయన చేసిన దిగజారుడు మాటలను వెనక్కి తీసుకోవాలని అన్నారు.

# టోక్యోలో పలు సమావేశాలలో పాల్గొన్న బీద మస్తాన్ రావు



**నెల్లూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** టోక్యోలో రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు భారత పార్లమెంటు సభ్యుల బృందంతో మంగళవారం అనేక సమావేశాలలో పాల్గొన్నారు.మొదటగా జపాన్ లోని భారత రాయబారి, సిబి జార్జ్ కార్యాలయంలో భారతదేశం మరియు జపాన్ మధ్య గల అనేక అంశాలపై భారత రాయబారి పార్లమెంటు సభ్యులకు వివరించారు. భారత పార్లమెంటు సభ్యులు ఇరుదేశాల మధ్య పారిశ్రామిక రంగం లో జరుగుతున్న అభివృద్ధిని, అందులో గల సమస్యలను వివరంగా చర్చించారు.తదుపరి భారతదేశ పార్లమెంట్ బృందం జపాన్ ఆర్థిక, వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి నిషిమురా యసుతోషి ని వారి కార్యాలయంలో కలిసింది. ఈ సందర్భంగా బీద మస్తాన్ రావు మాట్లాడుతూ ఇటీవలి సంవత్సరాలలో జపాన్ భారతదేశం మధ్య ఆర్థిక సంబంధాలు క్రమంగా విస్తరించాయని, జపాన్కు భారతదేశం 18వ అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా ఉందని మరియు 2021లో భారతదేశానికి జపాన్ 13వ అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా ఉందని తెలిపారు. ఈస్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో గౌరవ ముఖ్యమంత్రి వర్యులు వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్ ముందు వరుసలో ఉన్నదని, ఇప్పటికే సుమారు 6 జపనీస్ కంపెనీలు శ్రీ సిటీలో ఉన్నాయని, కొత్తగా జపనీస్ బహుళజాతి ఎయిర్ కండిషనింగ్ తయారీ కంపెనీ డైకిన్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, దాని అతిపెద్ద సంస్థను స్థాపించేందుకు శ్రీసిటీలో భూమి పూజ చేశారని శ్రీ బీద మస్తాన్ రావు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో జపాన్ దేశంలోని పారిశ్రామికవేత్తలను ఎల్లవేళలా పరిశ్రమలను స్థాపించేందుకు ఆహ్వానిస్తున్నదని శ్రీ బీద మస్తాన్ రావు తెలిపారు. భారతదేశం నుండి జపాన్ కు ఎగుమతి చేయబడుతున్న మత్స్య సంపద మరియు రొయ్యల ఎగుమతిని బీద మస్తాన్ రావు సవివరంగా జపాన్ మంత్రినిషిమురా యసుతోషి కి తెలిపారు.భారత పార్లమెంట్ బృందం జపాన్ ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల ప్రముఖ సంస్థ అయిన పానాసోనిక్ సెంటర్ ను సందర్శించింది.తదుపరి భారత పార్లమెంటేరియన్ బృందం జేఈటిఆర్ఓజపాన్ ఎక్స్టర్నల్ ట్రేడ్ ఆర్గనైజేషన్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ కజుయా నకాజో మరియు ఇండస్ట్రీ సభ్యులతో రౌండ్ టేబుల్ సమావేశం పాల్గొన్నారు. శ్రీ కజుయా నకాజో మాట్లాడుతూ జేఈటిఆర్ఓ జపాన్ ప్రపంచంలోని ఇతర దేశాల మధ్య పరస్పర వాణిజ్యం మరియు పెట్టుబడిని ప్రోత్సహించడానికి పనిచేసే ప్రభుత్వ సంస్థ అని తెలిపారు. చర్చలో పాల్గొన్న శ్రీ బీద మస్తాన్ రావు మాట్లాడుతూ 2021లో దాదాపు 1439 జపాన్ కంపెనీలు భారతదేశంలో తమ పరిశ్రమలను కలిగి ఉన్నాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జపాన్ పరిశ్రమలకు అనేక ప్రోత్సాహకాలు ఇస్తున్నదని, ఈ అవకాశాన్ని జేఈటిఆర్ఓ జపాన్ కంపెనీలకు తెలియజేసి ఆంధ్రప్రదేశ్ కు పెట్టుబడులతో రావాలని శ్రీ బీద మస్తాన్ రావు కోరారు.

# అంగరంగ వైభవంగా శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు

- తిరుమలలో శ్రీవారి బ్రహ్మోత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు
- ప్రత్యేక దర్శనాలు రద్దు, బైక్ లు బ్యాన్
- టిటిడి లోని అన్ని విభాగాల సమన్వయంతో భక్తులకు సేవలు
- ఆలయ ఈవో ధర్మారెడ్డి !
- ప్రభుత్వ పరంగా పూర్తి సహకారం: జిల్లా ఎస్పీ, కలెక్టర్



**తిరుమల ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** కలియుగదైవం శ్రీవెంకటేశ్వరస్వామి కొలువుతీరిన తిరుమలలో శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు అక్టోబరు 15వ తేదీ నుంచి ఈనెల 23వ తేదీ వరకు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు టీటీడీ ఈవో ఏవీ. ధర్మారెడ్డి తెలిపారు. మంగళవారం తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో జిల్లా కలెక్టర్ వెంకట్రమణారెడ్డి, జిల్లా ఎస్పీ పరమేశ్వర్‌రెడ్డితో కలిసి ఈవో ఏవీ ధర్మారెడ్డి తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో ధర్మారెడ్డి మీడియాతో మాట్లాడుతూ, అక్టోబరు 14వ తేదీ అంకురార్పణంతో ప్రారంభం కానున్న ఈ ఉత్సవాలకు టీటీడీలోని అన్ని విభాగాలు సమన్వయంతో శ్రీవారి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేపట్టినట్లు చెప్పారు. అక్టోబరు 19వ తేదీన గరుడసేవ, 20వ తేదీన పుష్పక విమానం, 22వ తేదీన స్వర్ణరథం, అక్టోబర్ 23వ తేదీన చక్రస్నానం నిర్వహించనున్నట్లు ఈవో ఏవీ ధర్మారెడ్డి తెలిపారు. తిరుమల నవరాత్రి బ్రహ్మోత్సవాలలో వయోవృద్ధులు, దివ్యాంగులు, సంవత్సరం లోపు చిన్నపిల్లల తల్లిదండ్రుల ప్రత్యేక ప్రవేశ దర్శనాలను రద్దు చేసినట్లు ఈవో ధర్మారెడ్డి చెప్పారు. అక్టోబర్ 19వ తేదీన గరుడసేవ సందర్భంగా ఆ రోజు ద్విచక్ర వాహనాలను తిరుమల ఘాట్ రోడ్డు మార్గంలో అనుమతించరని, తిరుమలకు వచ్చే భక్తులు ఈ విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని టీటీడీ ఈవో ఏవీ ధర్మారెడ్డి చెప్పారు. గరుడసేవనాడు గరుడ వాహనాన్ని వీక్షించేందుకు ముందు రోజు రాత్రి నుండే అసంఖ్యాకంగా భక్తులు తిరుమలలోని గ్యాలరీలలో వేచి ఉంటారని టీటీడీ ఈవో ధర్మారెడ్డి అన్నారు. కావున భక్తుల సౌకర్యార్థం గరుడ వాహనాన్ని ముందుగా ప్రారంభించేందుకు సాధ్య సాధ్యాలను అర్చకులతో చర్చించి నిర్ణయం తీసుకోనున్నామని టీటీడీ ఈవో ధర్మారెడ్డి మీడియాకు చెప్పారు. అనంతరం జిల్లా కలెక్టర్, ఎస్పీ కూడా మీడియాతో మాట్లాడుతూ తిరుమలలో జరిగే నవరాత్రి బ్రహ్మోత్సవాలను భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వహించడానికి టీటీడీతో సమన్వయం చేసుకొని అన్ని ప్రభుత్వ విభాగాలు పనిచేయడానికి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. అంతకుముందు టీటీడీ ఈవో ఏవీ ధర్మారెడ్డి విభాగాల వారీగా ఏర్పాట్లపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో టీటీడీ జేఈవోలు సదా భార్గవి, వీరబ్రహ్మం, సీవీఎస్వో నరసింహ కిషోర్, టీటీడీ, జిల్లా యంత్రాంగం, పోలీసు శాఖ, ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

## టీటీడీ" లో నగరపాలక సంస్థను "విలీనం" చేసేయండి!



**తిరుపతి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులు తిరుపతిలోని అనుబంధ ఆలయాల వద్ద వసతి సముదాయాల వద్ద సంచరించడం కారణంగా ఆ ప్రాంతంలో చెత్తాచెదారం పేరుకుపోవడం వాటిని తొలగించడం నగరపాలక సంస్థకు భారంగా మారుతుందని ఆ ప్రాంతాలలో పారిశుద్ధ్య నిర్వహణ టిటిడి చేపట్టాలని ధర్మకర్తల మండలిలో తీర్మానం చేయడం జరిగింది. తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులే లేకపోతే తిరుపతి నగరం అన్న పదం "గూగుల్" లో వెతికినా కనపడదన్నారు. తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులు విమానాలు, రైళ్లు,బస్సుల ద్వారా సొంత వాహనాల ద్వారా అలాగే నడక మార్గంలో వచ్చి తిరుపతిలో బస చేయడం కారణంగా వెంకన్న దయతో తరతరాలుగా అన్ని వర్గాల ప్రజలు వ్యాపారాలు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తూ నగరపాలక సంస్థకు "అస్తి పన్నుల" రూపంలో కోట్లాది రూపాయలు చెల్లిస్తున్నారన్న విషయాన్ని పాలకులు గుర్తించాలన్నారు. తిరుమల శ్రీవారి నిధులతో, టిటిడి స్థలాలలో అనేక సంవత్సరాల క్రితమే తిరుపతిలో శ్రీ వెంకటేశ్వర వైద్యశాలలు,శ్రీ వెంకటేశ్వర విద్యాసంస్థలు, శ్రీపద్మావతి ఉమెన్స్ కాలేజీలు రాయలసీమ ప్రాంత ప్రజలకు అనేక సేవలందిస్తున్నాయన్నారు. తిరుపతిలో శ్రీవారి భక్తుల సౌకర్యార్థం అలాగే నగర ప్రజల ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు ఇటీవల నిర్మించిన"గరుడ వారధి"కి టీటీడీ నిధులు ఎక్కువ శాతం కేటాయించారు,తిరుపతి నగరంలో సుమారు 9 ప్రధాన రహదారులను అద్భుతంగా టిటిడి ఆధ్వర్యంలో నిర్వహిస్తూ ప్రజలకు ఎంతో సేవలు అందిస్తున్నారని ఆయన అన్నారు. తిరుమల శ్రీవారి నిధులను పూర్తిస్థాయిలో తిరుపతికి వినియోగించుకోవాలని తలిస్తే పూర్వం తిరుమలలో ఉన్న పంచాయతీని టీటీడీ లో కలుపుకొని కొండపై "పంచాయతీ ఎన్నికలను రద్దుచేసి" తిరుమలలో ఉన్న వ్యాపారస్తులంతా టిటిడి కి అస్తి,వ్యాపార పన్నులు చెల్లిస్తున్నారు. తిరుపతి నగరపాలక సంస్థను సైతం టీటీడీలో విలీనం చేసి నగర ప్రజలు కట్టే అస్తి పన్నులను టీటీడీకి చెల్లిస్తూ టీటీడీ ద్వారా ఆధ్యాత్మిక తిరుపతి నగరాన్ని మరింత అభివృద్ధి చేసుకోవచ్చన్నారు. తిరుపతి నగరపాలక సంస్థకు కేంద్రం నుంచి ఇప్పటికే "స్మార్ట్ సిటీ" నిధులు వరదలా వస్తున్నాయి,అస్తి పన్ను రూపంలో,అడ్వర్టైజ్మెంట్ టాక్స్ రూపంలో, సబ్ రిజిస్టర్ కార్యాలయంలో జరిగే రిజిస్ట్రేషన్ లపై ఇలా అనేక మార్గాలలో ఆదాయం రోజురోజుకు పెరుగుతుందన్నారు. టిటిడి లోని పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు పెంచడం శుభ పరిణామం అని అలాగే టిటిడిలో దీర్ఘకాలికంగా వివిధ శాఖలలో పనిచేస్తున్నటువంటి ఔట్సోర్సింగ్,కాంట్రాక్టు ఉద్యోగస్తులకు జీతాలు పెంచి, ఉద్యోగ భద్రత కల్పించాలని టిటిడి పాలక మండలికి, అధికారులకు రాయలసీమ పోరాట సమితి కన్వీనర్ నవీన్ విజ్ఞప్తి చేశారు. తిరుమల శ్రీవారికి భక్తులు భక్తితో సమర్పించే కానుకలు పరమ పవిత్రమైనటువంటిది వాటిని సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## సర్వేపల్లి అభివృద్ధే ధ్యేయం

(మొదటిపేజీ తరువాయి)

సర్వేపల్లి, జోసఫ్ పేటలో ఒక కోటి 21 లక్షల రూపాయల విలువైన అంతర్గత సిమెంట్ రోడ్లు, సైడు కాలువలు, ముస్లింల స్మశాన వాటికకు ప్రహరీ గోడ, సామూహిక రచ్చబండలను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కాకాణి మాట్లాడుతూ. ఇల్లు లేని కుటుంబాలు ఉండకూడదని, ఇంటి స్థలం మంజూరు చేసి, ఇల్లు నిర్మించుకునేలా పేదలకు అండగా నిలుస్తున్నట్లు చెప్పారు. గతంలో ఒక గ్రామంలో పదిమందికి ఇళ్ల పట్టాలిస్తే పెద్ద పండగలా భావించే వారిని, ఇప్పుడు వందల సంఖ్యలో ఇళ్ల స్థలాలు ఇస్తున్నట్లు తెలియజేసిన మంత్రి కాకాణి తెలిపారు. పరిపాలనను ప్రజల వద్దకు తీసుకెళ్లి వారికి అన్ని రకాల మౌలిక వసతులు సమకూరుస్తున్నట్లు ఆయన తెలిపారు.

గ్రామంలో ఏడు కోట్ల రూపాయలు విలువైన, అందరికీ అనువైన భూమిని లేఅవుట్ గా వేసి, పట్టాలు అందించినట్లు తెలిపారు. పేదలకు ప్రతి విషయంలోనూ అండగా నిలుస్తూ సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు మంత్రి కాకాణి వివరించారు. సర్వేపల్లి నియోజకవర్గంలో ప్రతినిత్యం కోట్లాది రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు పూర్తిచేసి ప్రారంభిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో, నాయకులు కార్యకర్తలు, అభిమానులు ,అధికారులు తదితరులు ,పాల్గొన్నారు.

# రానున్న ఎన్నికల్లో సైకో ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారు



- వెంకటాచలం మండల టిడిపి అధ్యక్షులు రాజా యాదవ్

**నెల్లూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** రానున్న 2024 సార్వత్రిక ఎన్నికల్లో వైయస్ జగన్మోహన్ రెడ్డి సైకో ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని నెల్లూరు జిల్లా వెంకటాచలం మండల టిడిపి అధ్యక్షులు గుమ్మడి రాజా యాదవ్ పేర్కొన్నారు. వెంకటాచలంలోని టీడీపీ కార్యాలయం వద్ద టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రివర్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు "బాబుతో నేను" కార్యక్రమంలో భాగంగా ఏర్పాటుచేసిన తెల్లబోర్డుపై సంతకాల సేకరణ కార్యక్రమాన్ని టీడీపీ మండల అధ్యక్షులు గుమ్మడి రాజా యాదవ్, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి వల్లూరు రమేష్ నాయుడు, టీడీపీ సీనియర్ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబుకి మద్దతుగా పోస్ట్ కార్డులను పోస్టు ద్వారా పంపించారు. ఈ సందర్భంగా రాజా యాదవ్ మాట్లాడుతూ ఒక్క ఆధారం కూడా లేకుండా, నిజాయితీని నిర్బంధించడం దారుణం అని అన్నారు. అధికారపు అంధకార చీకట్లను చీల్చుకొని చంద్రన్న కడిగిన ఆణిముత్యంలా బయటకు వస్తారని అన్నారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అమాయక ప్రజలపై ఎలాంటి ఆధారాలు లేకుండా అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపి పైశాచిక ఆనందం పొందడం వైసీపీకి అలవాటుగా మారిందన్నారు. రాజకీయ కక్షతో కావాలని చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపడం దారుణంన్నారు. త్వరలో చంద్రబాబు కడిగిన ఆణిముత్యంలా బయటకు రావడం తథ్యం అని ఈ సందర్భంగా తెలియజేశారు. నీతి నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం నారా చంద్రబాబు నాయుడు అయితే అటువంటి నాయకుడికి అవినీతి మరక అంటించేందుకు వైసీపీ ప్రభుత్వం కుట్రలు పన్నుతుందన్నారు. వైసీపీ ప్రభుత్వం ఎన్ని కుట్రలు పన్ని, చంద్రబాబు పై అక్రమ కేసులు బనాయించిన వెదురుకునేందుకు టీడీపీ సిద్ధంగా ఉందన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు, సర్వేపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యేగా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అఖండ మెజార్టీతో గెలుపొందడం ఖాయం అని స్పష్టం చేశారు. సర్వేపల్లి నియోజకవర్గంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అమాయక ప్రజలపై వైసీపీ బనాయిస్తున్న అక్రమ కేసులను ప్రజలే గమనిస్తున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళా మండల అధ్యక్షురాలు దువ్వూరు లక్ష్మమ్మ, టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి వలిపి మునుస్వామి, టీడీపీ సీనియర్ నాయకులు గిరి నాయుడు, బాబురావు, మందల మణి, సంఢి రమణయ్య, ఆస్తోటి నాగరాజు, నలబాలపు వెంకటాద్రి, యమల రాజేంద్ర, ఈశ్వరయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కాకానితో విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి భేటీ

- సుమారు 15 నిమిషాల పాటు వివిధ అంశాలపై చర్చ

**నెల్లూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ ,ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డితో విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. నెల్లూరు నగరంలోని స్థానిక మొదలుకోరు రోడ్డు ప్రాంతంలో ఉన్న మంత్రి క్యాంప్ కార్యాలయంలో మంత్రి కాకానితో రంగారెడ్డి స్థానిక రాజకీయ అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా వారు నెల్లూరు రూరల్ సంబంధించి పలు అంశాలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని ఈ సందర్భంగా మంత్రి కాకాణి హామీనిచ్చారు. వీరిద్దరి మధ్య సుమారు 15 నిమిషాల పాటు చర్చలు జరపడంతో గ్రామీణ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని భరోసా ఇచ్చినట్లు తెలుస్తుందని స్థానిక ప్రజలు తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు.



ప్రజాప్రశ్న బుధవారం 11 అక్టోబరు 2023

# దేవుడాజగన్ మోహన్ రెడ్డికి జ్ఞానోదయం కలగాలి





▸▸ మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్

▸▸ సునీల్ కుమార్ ఆధ్వర్యంలోచంద్రబాబు నిర్దోషిగా బయటకు రావాలని చర్చి మసీదు, దేవాలయాల్లో ప్రత్యేక పూజలు

**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** దేవుడా జగన్మోహన్ రెడ్డికి జ్ఞానోదయం కలగాలని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునా యుడు జైలు నుంచి త్వరగా విడుదల కావాలని కోరుకుంటూ మంగళవారం టీడీపీ నాయకులతో కలిసి సర్వమత ప్రార్థనలు చేశారు. గూడూరు మండలంలోని చెన్నూరు చర్చిలో మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతమైన మాట్లాడుతూ స్కిల డెవలప్మెంట్ లో అవినీతి జరిగిందనిమాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని అరెస్ట్ చేసి రిమాండ్ కి పంపింది ఈ ప్రభుత్వం. స్కిల్ డెవలప్మెంట్ ద్వారా ఎంతో మంది లబ్దిపొంది ఈ రోజు ఉన్నత స్థితిలో ఉన్నారు.అయినా ఈ ప్రభుత్వం కళ్ళు లేని కబోది లాగా వ్యవహరిస్తుంది, ఎంతో మంది స్కిల్ డెవలప్మెంట్ ద్వారా మేము స్థిరపడ్డాం అని రోడ్డు పైకి వచ్చి మాజీ ముఖ్యమంత్రి కి మద్దతు తెలుపుతుంటే ఈ ప్రభుత్వం కళ్ళు మూసుకుపోయి గుడ్డిగా ఉందని అన్నారు. మంగళవారం నియోజకవర్గంలో ప్రతి మండలం నందు మా నాయకులు కార్యకర్తలు చర్చిలు, మసీద్ లు, దేవాలయాలు కు వెళ్లి పూజలు ప్రార్థనలు నిర్వహిస్తున్నారు.స్కిల్ డెవలప్మెంట్ లో అవినీతి జరగలేదని ఈ గుడ్డి ప్రభుత్వం కళ్ళు తెరిపించండని దేవుళ్ళను ప్రార్థిస్తున్నాం అన్నారు.మా ప్రార్థనలు పూజలు ద్వారా అయి దేవుళ్ళు ఈ ముఖ్యమంత్రి కి కళ్ళు తెరిపించేలా చేయాలని కోరుకుంటున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో నెల బల్లి భాస్కరెడ్డి, వెంకటేశ్వర్లురాజు, బిల్లు చెంచురామయ్య, అబ్దు లహీం, ఇశ్రాయిల్కుమార్, మట్టం శ్రావణి, మురళి, కల్లూరు రవి, పెంచలయ్య, కోటేశ్వరరావు, వేముల సునీల్, గుండాల సందీప్, కృష్ణారెడ్డి పాల్గొన్నారు. అదేవిధంగా స్థానిక బనిగీసాహె బ్బటలోని మసీదులో నియోజకవర్గ టీడీపీ మైనార్టీ సెల్ అధ్య క్షుడు అబ్దుల్హీం ఆధ్వర్యంలో ప్రార్థనలు జరిపారు.

# ఓజిలిలో ఘనంగా వల్లూరు జన్మదిన వేడుకలు





▸▸ వేడుకగా టిడిపి రాజకీయ కురువృద్ధుడు వల్లూరు సూర్య ప్రకాష్ రావు జన్మదిన వేడుకలు

▸▸ శుభాకాంక్షల వెల్లువ

**ఓజిలి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** రాజకీయాల్లో తనదైన శైలిని ప్రదర్శిస్తూ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వల్లూరు సూర్యప్రకాశరావు ఎదుగుతూ అందరి మన్ననలను పొందుతున్న జన్మదిన వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మిత్రులు, శ్రేయోభిలాషులు, పార్టీ కార్యకర్తల, అభిమానుల కోలాహలం మధ్య ఆయనకు జన్మదిన జన్మదిన శుభాకాంక్షల వెల్లువ మొదలైంది.ఓజిలి టిడిపి రాజకీయ కురువృద్ధుడు వల్లూరు సూర్య ప్రకాష్ రావు జన్మదినం పురస్కార వేడుకల సాంప్రదాయాన్ని ఓజిలి టీడీపీ శ్రేణులు కొనసాగిస్తున్నారు. మంగళవారం టిడిపి పార్టీ కురువృద్ధుడు వల్లూరు సూర్య ప్రకాష్ రావు 84వ జన్మదినం సందర్భంగా ఆయనను కలుసుకుని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. టీడీపీ శ్రేణులు తన భారీ కేక్ కేక్ను తయారు చేయించి ఆయన చేత కట్ చేయించారు. వల్లూరు సూర్య ప్రకాష్ రావు రాజకీయాలు, పాలనాతీరులో ఎంత చురుకుగా వ్యవహరించే వారో..మండలంలో టీడీపీ బలోపేతానికి అంతే ప్రాముఖ్యతనిచ్చారు. ఆయన టీడీపీ ఆవిర్భావం నుండి పార్టీకి ఆయన చేసిన సేవలు అమోఘం. రాజకీయ చాతుర్యతతో చంద్రబాబుతోపాటు పార్టీలోనూ, ఇతర పార్టీ నేతలతోనూ, పలువురు ప్రముఖులతో సత్సంబంధాలు కలిగియున్నారు. అందుకు గాను ప్రతీ ఏడాది తప్పకుండా టీడీపీ శ్రేణులు ఇంటికి కేకు తీసుకొచ్చి కట్ చేయించి పుట్టిన రోజును పండుగలా నిర్వహిస్తున్నారు. సరిగ్గా అదే పద్ధతిని ఇప్పుడు ప్రతి ఏడాది కొనసాగిస్తుండటం అందరినీ ఆకట్టుకుంది. తేదేపా సీనియర్ నాయకులు వల్లూరు సూర్య ప్రకాష్ రావుకి జన్మదిన శు భాకాంక్షలు. ఆయన దీర్ఘాయుష్షు, మంచి ఆరోగ్యం కోసం నేను ప్రార్థిస్తున్నాం" అని సోషల్ మీడియా ద్వారా శుభాకాంక్షలు పోస్ట్ చేశారు."ప్రతి ఏటా పండుగలా పుట్టిన రోజును ఆత్మీయులు మంగళవారం పుట్టినరోజు నాడు వాళ్లింటికెళ్లి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇదే సాంప్రదాయాన్నే ప్రతి ఏటా కొనసాగిస్తున్నామని" టిడిపి శ్రేణులు, అభిమానులు పేర్కొన్నాయి. ఈకార్యక్రమంలో కంకణాల ప్రసాద్ నాయుడు, పాడి వెంకటసుబ్బయ్య, సూరి రెడ్డి, సుబ్రహ్మణ్యం రాజు, పురుషోత్తం రాజు, మధు, ఈశ్వర్ జయచంద్ర, శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి ఆర్ జె సి గా భ్రమరాంబ

▸▸ శ్రీకాళహస్తి ఈవోగా సాగర్ బాబు కొనసాగింపు..!



**శ్రీకాళహస్తి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** తిరుపతి ఆర్ జెసి గా భ్రమరాంబ, శ్రీకాళహస్తి ఈవోగా సాగర్ బాబు కొనసాగుతారాని, దుర్గా మల్లేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల అనంతరం శ్రీకాళ హస్తి ఆర్డీవో రామారావు శ్రీకాళహస్తి దేవస్థానం ఈవోగా వచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయని సమాచారం. శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి ఆలయ కార్యనిర్వహణ అధికారిగా పనిచేస్తూ బ్రహ్మోత్సవాల తరుణంలో ఆకస్మికంగా బదిలీ అయిన దుర్గ గుడి ఈవో భ్రమరాంబ తిరుపతి ఆర్ జె సి గా బదిలీ అయ్యే అవకాశం ఉందని విశ్వసనీయ వర్గాల సమాచారం. అలాగే శ్రీకాళహస్తి ఆలయ ఈవోగా సాగర్ బాబు సార్ కొనసాగే అవకాశాలు మెండుగా ఉన్నాయి. అయితే దుర్గగుడి కార్యనిర్వహణ అధికారిగా బాధ్యతలు చేపట్టిన ఆర్డీఓ రామారావు దుర్గగుడి బ్రహ్మోత్సవాలు అనంతరం శ్రీకాళహస్తి ఆలయ ఈఓగా వచ్చే అవకాశాలు లేకపోలేదు. వాస్తవానికి దుర్గగుడి నుంచి బదిలీ అయిన భ్రమరాంబ తిరుపతి ఆర్ జె సి తోపాటు శ్రీకాళహస్తి కార్య నిర్వహణ అధికారి గా బదిలీపై వస్తారని తెలిసింది. అయితే ఆమె ఆర్ జె సి గా మాత్రమే బదిలీపై తిరుపతి వస్తారని, శ్రీకాళహస్తి ఈవో గా కేవీ సాగర్ బాబు కొనసాగుతారని విశ్వసనీయ సమాచారం. ఇదిలా ఉంటే ఆర్డీవో గా పని చేస్తూ దుర్గగుడి ఈవోగా బాధ్యతలు చేపట్టిన రామారావు తన తండ్రి ఆరోగ్య రీత్యా దుర్గగుడి బ్రహ్మోత్సవాలు అనంతరం శ్రీకాళహస్తి దేవస్థానం ఈవోగా వచ్చే అవకాశాలు ఉన్నాయని విశ్వసనీయవర్గాల సమాచారం. మొత్తం మీద శ్రీకాళహస్తి దేవస్థానం ఈవోగా కె.వి సాగర్ బాబు కొన సాగుతారన్నది విశ్వస నీయ వర్గాల సమాచారం.

## సీఎం జగన్‌కి మంచి బుద్ధి ఇవ్వు తల్లీ

▸▸ **నెల్లూరులో శ్రీరాజరాజేశ్వరి అమ్మవారిని వేడుకున్న తెలుగు మహిళలు**

▸▸ **చంద్రబాబును జైలు నుంచి విడుదల చేయాలంటూ పూజలు**



**నెల్లూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తెలుగుదేశం పార్టీపై కక్ష కట్టారని ఆరోపించారు నెల్లూరు జిల్లా తెలుగుమహిళలు. చంద్రబాబునాయుడు అరెస్టుకి నిరసనగా రోజుకో విధంగా ఆందోళనలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా మాజీమంత్రి పొంగూరు నారాయణ ఆదేశాల మేరకు టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో తెలుగుమహిళలు నగరంలోని శ్రీరాజరాజేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపారు. అమ్మవారికి కైంకర్యాలు సమర్పించి మొక్కులు చెల్లించారు.అనంతరం దేవస్థానం ఎదుట టెంకాయలు కొట్టారు.. అనంతరం మాజీ మునిసిపల్ ఛైర్పర్సన్ తాళ్ళపాక అనురాధ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సైకోలా వ్యవహరిస్తున్నారని మండిపడ్డాడు. దోచుకోవడం,దాచుకోవడం,కూల్చడం... ఇవి మాత్రమే జగన్ కి తెలుసని అన్నారు. రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసిన పాపం జగన్ దేనని విమర్శించారు.అదేవిధంగా మాజీ జడ్పీటీసీ విజేత రెడ్డి మాట్లాడుతూ సైకో ముఖ్యమంత్రి పాలనకు ఏపీలో జరుగుతున్న దారుణాలే ఉదాహరణ అని అన్నారు.పూర్తి కుట్రతోనే చంద్రబాబును జైల్లో పెట్టారని మండిపడ్డారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి వస్తుందన్న ఆమె... జగన్ అవినీతి చిట్టాను బయటికి తీస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ముఖ్య మహిళ నేతలు పాల్గొన్నారు.



ప్రజాప్రశ్న బుధవారం 11 అక్టోబరు 2023

# ప్రభుత్వ భూముల్లో అక్రమ కట్టడాలను అడ్డుకునేది ఎవరు

- కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూములకురక్షణ ఎక్కడ
- కళ్ళముందే కట్టడాలు జరుగుతున్న తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్న సంబంధిత అధికారులు.



**నాయుడుపేట ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** తిరుపతి జిల్లా నాయుడుపేట మున్సిపాలిటీలో కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూములు కాజేసీ ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నా.అధికారులు ఎందుకు నిమ్మగా ఉండిపోతున్నారు.గతంలో కబ్జాదారుల కోరల్లో చిక్కుకొని వందల సెంట్లు ప్రభుత్వభూములు కనుమరుగైపోయాయి.అప్పుడంటే ప్రజలకు ఎక్కడెక్కడ ప్రభుత్వ భూములు ఉన్నాయని సరైన అవగాహన ఉండేది కాదు. ఇప్పుడలాకాదు సమాచార హక్కు చట్టం ( ఆర్ టి యాక్ట్ ) పుణ్యమా అని ప్రభుత్వ భూములు ఎక్కడెక్కడ ఉన్నాయో అధికారుల కన్నా కూడా ప్రజల వద్దె ఎక్కువ సమాచారం ఉంది.ఎవరు చూడడం లేదు కదా అని ప్రభుత్వ భూములను ఆక్రమించే నిర్మాణాలు చేపడితే అధికారులు పట్టించుకోకపోయినా.ప్రజలు చూస్తూ ఊరుకోరు.నాయుడుపేట మున్సిపాలిటీలోని అగ్రహారపేటలో సెబ్ కార్యాలయాన్ని అనుకుని ఉన్న సర్వే న%శీ%బర్ 62/1లో కోట్ల విలువ చేసే వందల సెంట్ల ప్రభుత్వ భూమిని ఆక్రమించి కబ్జాదారులు గృహ నిర్మాణాలు చేపడుతున్నారు.అయినా కూడా ఇటు మున్సిపాలిటీ అధికారులు కానీ. అటు రెవెన్యూ అధికారులు కానీ.ఆ వైపు కూడా తిరిగి చూడకపోవడం గమనార్హం ఈ సర్వే నంబర్ లో ప్రభుత్వ భూములు ఉన్నాయని. అధికారులు మర్చిపోయినట్టున్నారు.ఆక్రమణలను అరికట్టడానికి ప్రభుత్వాలు ఎన్ని చర్యలు తీసుకుంటున్న.అధికారులు మాత్రంవాటిని తుంగలో తొక్కి.మామూళ్ల మత్తులో పడి.కబ్జాదారులకే జేజేలు కొడుతున్నారు.




# రోటరీక్లబ్ ఆధ్వర్యంలో వృద్ధులకు నిత్యవసర సరుకులు పంపిణీ

**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** తిరుపతి జిల్లా గూడూరు పట్టణ రోటరీక్లబ్ ఆధ్వర్యము లో మంగళవారం అల్లూరు ఆదిశేషారెడ్డి రోటరీ భవనం లో అల్లూరు ఆదిశేషారెడ్డి రోటరీ హెల్పేజీ కార్యక్రమము జరిగినది. 28 మంది నిరుపేద వృద్ధులకు ఫలసరుకులు, బియ్యం ఇవ్వడమైనది.ఈ కార్యక్రమమునకు పిడీజీ మునిగిరీష్,సీనియర్ రోటేరియన్స్ బి.దశరధరామిరెడ్డి,పి.వి.కృష్ణయ్య రోటేరియన్ రవికుమార్, బలరామి రెడ్డి తది తరులు పాల్గోన్నారు.

# సీఎం జగన్ మోహన్ రెడ్డి తోనే సుపరిపాలన సాధ్యం

- స్వచ్ఛంద కార్పొరేషన్ చైర్పర్సన్ పొనకా దేవసేనమ్మ మండల కేంద్రాల్లో
- జగనన్నకు చెబుదాం' సత్ఫలితాలిస్తున్నప్రతిష్టాత్మక కార్యక్రమం
- ఎక్కడి సమస్యలకు అక్కడే పరిష్కారం
- ఇప్పటికే మండలాల్లో నిర్వహణ వ్యయ, ప్రయాసలు లేకుండా తీరుతున్న కష్టాలు.



సంక్షేమ పథకాల విప్లవం సీఎం జగన్ మోహన్ రెడ్డి అంటేనే ఒక సంకల్పం అని పేదరికాన్ని రూపుమాపడమే ఆయన లక్ష్యం అని అందుకే సంక్షేమ పథకాల విప్లవాన్ని జగనన్న సృష్టించారు అని స్వచ్ఛంద కార్పొరేషన్ చైర్పర్సన్ పొనకా దేవసేనమ్మన్నారు. బీసీలు, మైనార్టీలు, ఎస్సీ, ఎస్టీ, అగ్రవర్ణాల్లోని పేదల జీవితాల్లో వెలుగులు నింపారు. అవినీతి, వివక్షకు తావు లేకుండా పౌర సేవలను డోర్ డెలివరీ చేయడంతో పాటు మూడు ప్రాంతాల ఆత్మగౌరవాన్ని కాపాడేలా మూడు రాజధానులను ప్రకటించారు. ఇది గతంలో ఏ పాలకుడికీ సాధ్యం కాలేదు. గత పాలకులకు భిన్నంగా చెప్పిన వాగ్దానాల్లో 99 శాతం అమలు చేశారు. సీఎం జగన్ చెప్పాడంటే చేస్తాడని నిరూపించుకున్నారు. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు కోసం మళ్లీ జగనే రావాలి. పేదలకు మరింత న్యాయం జరగాలి.దేశంలో ఏ రాజకీయ నాయకుడు చేయని విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వైఎస్సార్‌సీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు కాలర్ ఎగరేసుకునేలా పరిపాలన సాగిస్తున్నారని స్వచ్ఛంద కార్పొరేషన్ చైర్పర్సన్ పోనకా దేవసేనమ్మ చెప్పారు. ప్రజా సంక్షేమం కోసం తపించే వ్యక్తి నాయకత్వంలో పనిచేుయడం ప్రతి నాయకులు గొప్ప అదృష్టంగా భావిస్తుున్నారన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో దుష్ట శక్తులను ఎదుర్కొనేందుకు ఆంధ్రప్రదేశ్‌కు జగనే మళ్లీ ఎందుకు సీఎం కావాలనేది ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని చెుుప్పారు. ప్రతి కార్యకర్తా ఓ సైనికుడిగా సీఎం జగన్ ప్రజలకు చేసిన మంచిని వివరించాలని కోరారు.

**జగన్‌ను మళ్లీ గెలిపించుకోవాలి :** కుల, మతాలకు అతీతంగా పని చేస్తున్న ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రానికి మేలు జరుగుతుంది. ప్రజలను మోసం చేసేందుకు చంద్రబాబు, దత్తపుత్రుడు కూటములు కడుతుంటే. సీఎం జగన్ ఒంటరిగానే పేదలకు మేలు చేస్తున్నారు.

**సంక్షేమ రాజ్యానికి ఏపీ ప్రతీక :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో సంక్షేమ రాజ్యానికి ఆంధ్రప్రదేశ్ ప్రతీకగా నిలుస్తోంది. పేదల అభ్యున్నతే లక్ష్యంగా వాడవాడలా అంబేద్కర్ భావజాలం విరాజిల్లుతోంది. ఎందరో మహానుభావులు కలలుగన్న సామాజిక అసమానతలు తొలగించి సామాన్యుల స్థితిగతుల్లో మార్పు తెచ్చిన గొప్ప నాయకుడు సీఎం జగన్. అందుకే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల్లో మనోధైర్యం పెరిగింది. ఏ ప్రభుత్వంలో వెనుకబడిన వర్గాలకు ఇన్ని రాజకీయ పదవులు దుక్కాయి? ఇంత గౌరవం ముచ్చింది? జగన్ నాయకత్వంలో రాజ్యాంగబద్ధంగా పాలన సాగుతోంది. దేశంలో ఎక్కుడా లేని విధంగా సామాజిక సమతుల్యత ప్రజ్వరిల్లుతోంది. అందుకే జగనే మళ్లీ కావాలి.. మళ్లీ అధికారంలోకి రావాలని ప్రజలు మళ్ళీ కోరుకుంటున్నారు.ఓటర్లకు జవాబుదారీగా ప్రభుత్వంగాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని ప్రతి ఇంటి ముంగిటకు చేర్చారు సీఎం జగన్. దశాబ్దాలుగా గిరిజన ప్రజలు ఎరుగని సామాజిక చైతన్యం ఇప్పుడు ప్రజ్వరిల్లుతోంది. జగనన్న ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించారని . పల్లెల్లో పలు అభివృద్ధి పనులు సైతం అభివృద్ధికి అడుగులు వేస్తున్నారని రాబోయే ఎన్నికల్లో జగనన్న సీఎం అవ్వడం ఖాయమని

**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డితోనే సుపరిపాలన సాధ్యమని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్పర్సన్ పోనకా దేవసేనమ్మ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా సీఎం జగన్ మోహన్ రెడ్డి, కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని నేటి పరిస్థితుల్లో ఎంతోమంది వీరవనితలు ఎన్నో సాధించారని, లింగ సమానత్వం లేనప్పుడు స్థిరమైన సమానత్వ భవిష్యత్తు ఉండదని, మహిళా స్ఫూర్తి కి మహిళా సమానత్వం అన్నారు.వైసిపి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి సీఎం జగనన్నకు పట్టం కట్టాలని కోరారు. జగన్మోహనరెడ్డి ఇప్పటి వరకు రాష్ట్ర చరిత్రలో చేయని సాహసోపేతమైన కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. ప్రతి సమస్యకు పరిష్కారం చూపాలని జగనన్న పాలన పరిపాలన సాగిన తీరును చూస్తే ఎవరికైనా అర్థం అవుతుందన్నారు.. దాదాపు 98 శాతం రాష్ట్రంలో అభివృద్ధి జరిగిందన్నారు.

గతంలో ఏ ప్రభుత్వ పథకం తీసుకున్నా.ప్రతి అడుగులోనూ వివక్ష కనిపించేది అని, లంచాలు కనిపించేవి అని. అన్నారు. ఎవరైనా చనిపోతే మిగిలినవారికి పెన్షన్ వచ్చే పరిస్థితి గత ప్రభుత్వంలో చూసిన పరిస్థితులు అనేకంఅని అన్నారు. జగనన్న ప్రభుత్వం ప్రజల వద్దకే పాలనందిస్తున్నారని ఆ పార్టీ ఈ పార్టీ అని తేడా లేకుండా చూడటం, లంచాలు, వివక్ష లేకుండా ఇవ్వగలగడం, ఇవ్వన్నీ జగనన్న పరిపాలనలోనే సాధ్యమన్నారు. దాదాపు 90 నుంచి 98 శాతం సమస్యలు ఏ రకమైన వివక్ష, లంచాలు లేకుండా సంతృప్తస్థాయిలో ఇవ్వగలిగితే గ్రామస్థాయిలో ఇవ్వాలనే తపన, తాపత్రయం చూపించగలిగితే అన్ని సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని ముఖ్యమంత్రి వినూత్న రీతిలో పథకాలు ప్రవేశపెడుతున్నారని అని అన్నారు. చరిత్రలోఎప్పుడూ జరగని విధంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహనరెడ్డి మార్పులు తీసుకువచ్చారని అన్నారు. ఈ నాలుగున్నర ఏండ్ల సంవత్సరాల జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో ఆ రకమైన అడుగులే కనిపిస్తున్నాయని అన్నారు.

–దేశంలో ఏ రాజకీయ నాయకుడు చేయని విధంగా ముఖ్యమంత్రి పాలన

ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తోనే సామాజిక న్యాయం జరుగుతుందని స్వాతంత్ర్యం తర్వాత ఎన్నో ప్రభుత్వాలు వచ్చాయి. అందరూ పేదల గురించే, సామాజిక న్యాయం గురించే మాట్లాడేవారు. కానీ తొలిసారిగా సామాజిక న్యాయం నినాదం కాదని, అది అమలు చేయాల్సిన విధానమని నిరూపించిన నాయకుడు సీఎం వైఎస్ జగన్. సీఎం జగన్ పేదవాడి గుండె చప్పుడుగా నిలబడితే..చంద్రబాబు పెత్తందార్ల వైపు నిలబడ్డారు. ఈ యుద్ధంలో పేదలు గెలవాలంటే, వారి జీవితాలు బాగుపడాలంటే ఆంధ్రప్రదేశ్‌కి మళ్లీ జగనే సీఎం కావాలి కోరారు

–గెలవడానికి వైయెుస్సార్‌సీపీ కార్యకర్త, నాయకులు సన్నద్ధం కావాలి.

నథింగ్ ఈజ్ ఇంపాజిబుల్

సీఎం జగన్ అనుకుంటే నథింగ్ ఈజ్ ఇంపాజిబుల్. వైనాట్ 175 ధీమా వెనకాల నాలుగున్నరేళ్ల ప్రభుత్వ సంక్షేమం ఉందని నిస్వార్థంగా పేదల కోసం పని చేస్తున్న ఏకైక పార్టీ వైఎస్సార్‌సీపీనే అని అన్నారు.

–పేదల సంతోషం కోసమే జగనన్న తపన

పేదలు సంతోషంగా బతకాలంటే సీఎంగా జగనన్న ఉండాలని. పేద గడప నుంచి వచ్చిన మన పిల్లలను అంతర్జాతీయ మెట్లు ఎక్కిస్తున్నారు. అనారోగ్యం వస్తే ఇంటికే డాక్టర్ వస్తున్నారు. రైతన్నకు తోడుగా భరోసా ఇస్తున్నారు. వలంటీర్ల సైన్యంతో కరోనాను ఎదిరించడమే కాదు.ప్రజా సంక్షేమాన్ని గడపగడపకు చేరుస్తున్నారు అని. సంక్షేమ పథకాలు విజయవంతంగా కొనసాగాలన్నా, ఆంధ్రుప్రదేశ్ ప్రజలు చిరునవ్వుతో ఉండాలన్నా, రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా మన జగన్ ఈ రాష్ట్రానికి మళ్లీ ముఖ్యమంత్రి కావాలి. అందుకే ప్రజులకు గత మాఫియా పాలనను, ప్రస్తుత సంక్షేమ సారథ్యాన్ని వివరించాలని కోరారు.

–ధనిక, పేదల మధ్య అంతరంపై పోరు

రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండూ ఉండుులంటే 2024లోనూ మళ్లీ జగన్‌ను సీఎంగా చేసుకోవాలి. ధనిక, పేద అనే తారతమ్యాలను తొలుగించే లక్ష్యంతో సీఎం జగన్ పాలన సాగిస్తున్నారు అని. అందుకే ప్రతి రంగంలోనూ ఏపీ సత్తా చాటుుతోంది అని. చంద్రబాబు ప్రభుత్వం విద్యను నిర్వీుర్యం చేస్తే.సీఎం జగన్ మోహన్ రెడ్డి గవర్నమెంట్ బడుల రూపురేఖలు మార్చి ఇంగ్లిషు మీడియం, సీబీుఎస్ఈ, ఐబీ సిలబస్, డిజిటల్ లెర్నింగ్ విధుునాలను ప్రోత్సహిుస్తున్నారు అని. 3257 ప్రొసీుజర్లలో ఆరోగ్యశ్రీ వైద్యం అందిస్తున్నారు. 17 కొత్త మెడికల్ కాలేజీలతో పాటు ఆరోగ్య ఆసరా, ఇంటి వద్దకే వైద్యం దక్కుతోంది. ఇవన్నీ ఉండాలంటే మళ్లీ సీఎంగా జగన్ రావాల్సిందే అని ఆమె తెలిపారు.

–బాబును నమ్మి బాగుపడింది లేదు

చంద్రబాబు పెత్తందారులతో కలిసి పేదలకు విద్య, వైద్యం దూరం చేస్తే.. అదే పేదలకు కార్పొరేట్ స్థాయి విద్య, వైద్య సౌకర్యాలు అందిస్తున్న మనసున్న వ్యక్తి జగన్. దేశంలో చంద్రబాబును నమ్మి బాగుపడిన వాళ్లు లేరు. జగన్ మోహన్ రెడ్డి మళ్లీ అధికారంలోకి వస్తే ఆనందపడని వాళ్లూ ఉండరు. రాష్ట్ర భవిష్యత్తును చంద్రబాబు నాశనం చేస్తే దానిని సీఎం జగన్ మోహన్ రెడ్డి సమర్థవంతంగా గాడిన పెట్టారు అని అన్నారు.ఇలాంటి ఎన్ని దుష్టశక్తులు ఎన్ని కుయుక్తులు పన్నినా మళ్లీ జగనన్న సీఎం అవుతారని అన్నారు.

–వై ఏపీ నీడ్స్ జగన్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్దాం

పేదలు గుడిసెల్లోనే ఉండాలని, కాలనీల్లో ఉండకూడదనుకునే మనస్తత్వం గత ప్రభుత్వం లక్ష్యమని అమరావతిలో పేదలకు ఇళ్లు ఇస్తే సామాజిక సమతుల్యత దెబ్బతింటుందని అవమానించారు. బీసీలను, ఎస్సీలను, ఎస్టీలను కించపరిచిన కుసంస్కారం గత ప్రభుత్వాన్నిదని . 600 హామీలు ఇచ్చిన ఒక్కటి కూడా నెరవేర్చలేదని అని మేనిఫెస్టో కూడా కనపడకుండా చేశారు. కానీ, సీఎం జగన్ అధికారంలోకి వచ్చిన వెంటనే హామీలను నెరవేర్చి పేదల గుండెల్లో నిలిచిపోయారు. ఏకంగా చట్టం తెచ్చి నామినేటెడ్ పోస్టుల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు 50 శాతం ఇచ్చారు అని అందుకే వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని అందరమూ ప్రజల్లోకి తీసుకెళ్దాం అన్నారు.